ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disrticts
సంపుటి - 02 సంచిక -42 పేజీలు - 08 వెల - 06/-
శనివారం 24 మే 2025

# అమరావతి రాజధానిగా గుర్తించండి

## కేంద్రమంత్రులతోసిఎం చంద్రబాబు వరుస భేటీలు



**జితేంద్ర సింగ్‌తో భేటీ..**
**అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ**
**రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ**
**సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ**
**గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి**



**న్యూఢిల్లీ,మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ నోటిఫై చేసేందుకు రాష్ట్ర విభజన చట్టాన్ని సవరించాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కోరినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం కొలిక్కి వస్తుందన్నారు. రాజధాని అభివృద్ధి నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామని.. 2027 మార్చిలోపే పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. నాణ్యత, వేగం విషయంలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. శుక్రవారం రాత్రి ఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతుందని పేర్కొన్నారని, ఇప్పుడా గడువు పూర్తయి అమరావతి రాజధానిగా ఏర్పడినందున.. ఆ విషయాన్ని పేర్కొంటూ చట్టాన్ని సవరించి నోటిఫై చేయాల్సి ఉంటుందని అమిత్ షాకు వివరించానని తెలిపారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లోనే చట్టాన్ని సవరించే అవకాశాలున్నాయని చెప్పారు. హెూం మంత్రితో కలిసి శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించానన్నారు. జగన్ మద్యం కుంభకోణంపై కూడా యథాప్రకారం చర్చించానని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. మద్యం స్కాంలో అమాయకులను అరెస్టు చేశారని జగన్ అంటున్నారని ప్రస్తావించగా.. దర్యాప్తు సాగుతోందని, నేరస్థుల నిర్ధారణ జరుగుతోందని చెప్పారు.మిగతాది 2లో...

# సమష్టిగా పనిచేస్తాం




**: తెలుగు రాష్ట్రాల సివిల్ సప్లై మంత్రుల సమావేశంలో మంత్రి నాదెండ్ల**
**హైదరాబాదులో ఏపీ, తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం**
**హాజరైన నాదెండ్ల మనోహర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**రాష్ట్ర విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చ**

హైదరాబాద్ **మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం ఇవాళ హైదరాబాద్ లో జరిగింది. ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చలు జరిగాయి. విభజన ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ భవనం కు కేటాయించబడింది. ప్రస్తుతం ఈ భవనంలోని 2వ, 3వ, 4వ, 5వ అంతస్తులను తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ అద్దెకు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగా,మిగతాది 2లో...

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొన్న లారీ

**: ఆరుగురు దుర్మరణం**



# మాకు అర్థం కాలేదనుకున్నారా?

## : సజ్జల భార్గవరెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



**సోషల్ మీడియా పోస్టుల కేసులో ముందస్తు బెయిల్‌కు నిరాకరణ**
**రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి మధ్యంతర ఊరట కల్పన**
**ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ,మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగానికి గతంలో కన్వీనర్‌గా వ్యవహరించిన సజ్జల భార్గవరెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.
ఢిల్లీలో ఈ కేసుకు సంబంధించిన విచారణ సందర్భంగా, సజ్జల భార్గవరెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే, ఆయన అరెస్టు కాకుండా రెండు వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఈ రెండు వారాల వ్యవధిలోగా సంబంధిత ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు సూచించింది.
ఈ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం సజ్జల భార్గవరెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిమిగతాది 2లో...

# ఏపీలో మెగా డీఎస్సీకి లైన్ క్లియర్..



**సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు**
**డీఎస్సీ వాయిదా కోరుతూ పిటిషన్లు దాఖలు**
**పిటిషన్లు కొట్టివేసిన సుప్రీంకోర్టు**
**ఏవైనా సమస్యలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్లకు సూచన**
**జూన్ 6 నుంచి జూలై 6 వరకు డీఎస్సీ పరీక్షలు**

**న్యూఢిల్లీ,మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) షెడ్యూల్ విషయంలో నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జరుగుతాయని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది.
వివరాల్లోకి వెళితే, ఏపీలో డీఎస్సీ, టెట్ పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని అభ్యర్థిస్తూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా

**ఎన్నికలప్పుడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా**
**కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి**
**నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం**
**వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే**
**జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



# కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు

**కేంద్ర హెూంశాఖ సంచలన నిర్ణయం**
**కొడాలి నానిపై ఏపీలో కేసులు!**
**మాజీ మంత్రి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు**
**దేశం విడిచి పారిపోకుండా లుకౌట్ నోటీసులు**

వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ లుకౌట్ నోటీసులు జారీ చేసింది. ఆయన దేశం విడిచి వెళ్లే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో, అన్ని రకాల ప్రయాణ మార్గాలపై నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను కేంద్రం ఆదేశించింది.



# హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

## : అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం, కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఏర్పాటు

**హైదరాబాద్‌లో రూ. 200 కోట్లతో గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్**
**కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు**
**రైల్వే రక్షణ 'కవచ్' ప్రాజెక్ట్‌కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా నగరంలోనే!**

హైదరాబాద్ **మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం) తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.మిగతాది 2లో...



# ఏపీలో మెగా డీఎస్సీకి లైన్ క్లియర్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో తగిన కారణాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఒకవేళ అభ్యర్థులకు ఏవైనా సమస్యలు ఉంటే, వాటి పరిష్కారం కోసం హైకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిన డీఎస్సీ, టెట్ షెడ్యూల్ యథావిధిగా అమలవుతుందని స్పష్టం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. ఈ నోటిఫికేషన్ ప్రకారం, జూన్ 6వ తేదీ నుంచి జులై 6వ తేదీ వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఈ పరీక్షల నిర్వహణకు మార్గం సుగమమైంది.

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం



ఒంగోలు,**మే 23, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు- వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు- చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

# కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

భూమార్గం, వాయుమార్గం, జలమార్గం అనే తేడా లేకుండా అన్నిచోట్లా నిఘా పెట్టాలని ఈ ఆదేశాల్లో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.కొడాలి నానిపై ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నాయి. వీటిలో కొన్ని కేసుల్లో తీవ్రమైన అభియోగాలున్నాయని, నేరం రుజువైతే గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్న సెక్షన్లు కూడా ఉన్నాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో, ఆయన విచారణ ప్రక్రియనుంచి తప్పించుకునేందుకు విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని కేంద్ర దర్యాప్తు సంస్థలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా వివిధ కేసులలో నిందితులుగా ఉన్న వ్యక్తులు దేశం విడిచి పారిపోతారనే బలమైన అనుమానాలు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి లుకౌట్ సర్క్యులర్‌లను జారీ చేస్తుంటుంది.
ఈ లుకౌట్ నోటీసుల జారీతో కొడాలి నాని కదలికలపై పూర్తిస్థాయిలో నిఘా కొనసాగుతుంది. విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, దేశ సరిహద్దుల వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులను అప్రమత్తం చేస్తారు. ఆయన విదేశీ ప్రయాణానికి ప్రయత్నిస్తే తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశాలుంటాయి. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సమష్టిగా పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ అద్దె ఒప్పందంపై ఇరుపార్టీల మధ్య ఇవాళ MOUపై సంతకాలు జరిగాయి.
ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతాంగాన్ని కాపాడుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో దీపం-2 పథకం కింద ఒక కోటి పది లక్షల లబ్ధిదారులకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర సివిల్ సప్లై అనుసంధానంతో ఈ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని వెల్లడించారు. ఎగుమతుల ప్రోత్సాహంతో రైతులకు నష్టం లేకుండా చూస్తామని పేర్కొన్నారు.
సమావేశంలో చర్చించిన విషయాలు ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడతాయని భావిస్తున్నాం... ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లి మార్పు తీసుకొస్తాం అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారంతో పౌర సరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# మాకు అర్థం కాలేదనుకున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్టుల విషయంలో తీవ్ర అభ్యంతరాలను నమోదు చేసింది. "మీరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదని భావిస్తున్నారా? ఏ ఉద్దేశంతో ఆ పోస్టులు పెట్టారో మేము గ్రహించలేమని అనుకుంటున్నారా? ఆ పోస్టులు సహించరాని విధంగా ఉన్నాయి" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది.
తప్పు ఎవరు చేసినా అది తప్పేనని, అలాంటి చర్యలను వ్యవస్థ ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదని, తప్పకుండా శిక్షిస్తుందని స్పష్టం చేసింది. "సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే కేసుల్లో అంత తేలిగ్గా బెయిల్ లభిస్తుందని ఆశించవద్దు. ఒకవేళ అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తారు" అని సుప్రీంకోర్టు తీవ్ర స్వరంతో హెచ్చరించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వినియోగంపై బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

# హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

**(మొదటి పేజీ తరువాయి)**హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని ఆయన వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయని, వాటి ఉత్పత్తిని పెంచడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన రైల్వే రక్షణ వ్యవస్థ అయిన 'కవచ్' ప్రాజెక్టుకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాల ద్వారా హైదరాబాద్ నగరం వ్యవసాయ పరిశోధనలతో పాటు, రైల్వే భద్రతా సాంకేతిక పరిజ్ఞానంలోనూ ఒక ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు నగరానికి మరింత గుర్తింపును తీసుకురావడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంపొందిస్తాయని భావిస్తున్నారు.

# అమరావతి రాజధానిగా గుర్తించండి





కొత్తగా ఆమోదించిన క్రిమినల్ లా చట్టాల గురించీ అమిత్ షాతో చర్చించానన్నారు.
రాజధానికి అంత భూమి ఎందుకని జగన్ అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. ఆయనకొచ్చిన నష్టమేమిటని నిలదీశారు. 'హైదరాబాద్ వంటి నగరాల అభివృద్ధి ఎలా జరిగిందో తెలుసుకోవాలి. తెలిసీ తెలియనితనంతో, మూర?త్వంతో ఆయన వ్యాఖ్య లు చేస్తున్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం ఇచ్చేలా నచ్చజెబితే రాజధాని కోసం 29 వేల మంది 34 వేల ఎకరాలు ఇచ్చారు. వారిలో విశ్వాసం కల్పించాం. త్యాగం చేస్తే నష్టపోరని చెప్పాం. రాజధానికి ఏం డబ్బు ఖర్చు పెట్టాం? చరిత్రలో ఇలాంటి ప్రయోగం అమరావతిలోనే సాధ్యమైంది. నేను వ్యక్తులకు సమాధానం చెప్పదలుచుకోలేదు. తెలుగు జాతికి సమాధానం చెప్పదలుచుకున్నా. బెంగళూ రు, హైదరాబాద్ విమానాశ్రయాల కంటే అధునాతన విమానాశ్రయం అమరావతిలో ఏర్పడుతుంది. విశాఖను కూడా ఉత్తమ నగరంగా, ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు కార్యాచరణ పథకం చేపట్టాం' అని వివరించారు.
జగన్ హయాంలో రాష్ట్రంలో తీవ్ర విధ్వంసం జరిగిందని, మరమ్మతులు చేయలేనంతగా న ష్టం చేశారని, అభివృద్ధి పూర్తిగా పట్టాలు తప్పిందని చంద్రబాబు చెప్పారు. ఆర్థికంగా వెసులుబాటు లేకుండా చేశారని.. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లులు బకాయిలు పెట్టి పోయారని.. రూ.9.94 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. చరిత్రలో ఎన్నడూ లేని విధ్వంసాన్ని చేసినందుకు జగన్‌ను ప్రజలు శిక్షించారని.. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కనీవినీ విజయాన్ని తమకిచ్చారని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను పట్టాలపైకి తెచ్చి పునర్నిర్మాణం చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులు మంజూరు చేస్తే.. వేరే కార్యక్రమాలకు మళ్లించారని, దీంతో వాటిని కేంద్రం బ్లాక్ లిస్ట్ చేసిందని.. తామొచ్చాక వాటిలో 74 పథకాలను పునరుద్ధరించామని చెప్పారు. జల్ జీవన్ మిషన్‌ను అమలు చేయలేదన్నారు. ఒకవైపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తూ.. మరోవైపు అమరావతిలో రాజధానిని నిర్మిస్తూ.. ఇంకోవైపు విశాఖ అభివృద్ధినీ చేపట్టామని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీకి తెచ్చి గాడిలో పెట్టామని, రైల్వే జోన్‌ను ప్రారంభించామని వివరించారు.
పోలవరం ఏపీ స్వప్నమని, తెలుగుజాతికి వరమని చంద్రబాబు అన్నారు. జగన్ దయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారని.. గతంలో 400 కోట్లతో నిర్మించిన ఈ వాల్‌ను ఇప్పుడు కొత్తగా రూ.980 కోట్లతో పునర్నిర్మిస్తున్నామని.. రెట్టింపు కంటే ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వచ్చిందని ఆయన చెప్పారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

**వైసీపీ నేత కుమారుడిపై పోలీసులు దుర్మార్గానికి పాల్పడ్డారన్న జగన్**

**థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ ఆరోపణ**

**చంద్రబాబు శిశుపాలుడి మాదిరి తప్పులు చేస్తున్నాడంటూ ట్వీట్**

పల్నాడు **మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎల్లయ్య కుమారుడు హరికృష్ణపై దాచేపల్లి పోలీసులు చేసిన దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోందని వైసీపీ అధినేత



జగన్ ధ్వజమెత్తారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు? థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా? అని మండిపడ్డారు.
"స్వయంగా టీడీపీ నేత కార్లో హరికృష్ణను తరలించి, స్టేషన్లో తీవ్రంగా కొట్టి, సీఐ క్వార్టర్స్ లో దాచిపెడతారా? హరికృష్ణ తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేయకపోతే అతన్ని ఏం చేసేవారు? ఎవరి ఆదేశాలతో, ఎవరి అండతో ఈ దుర్మార్గాలన్నీ చేస్తున్నారు. ఇది రాజ్య హింస కాదా? ఇక పౌరులకు రక్షణ ఏముంటుంది? ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదంటారా? చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయడం కాదా?" అని నిలదీశారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా

## జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

సంగారెడ్డి **మే 23, రిపబ్లిక్ న్యూస్ :-** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ



సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

## అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవాలి

## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

**కర్నూలు, ప్రతినిధి మే 23(రిపబ్లిక్ న్యూస్)**



యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు అయి అంతర్జాతీయ యోగా దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 రోజున ప్రజలందరూ పాల్గొని ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు, ఇప్పటికే యోగాంధ్ర క్యాంపేయన్ ప్రారంభించుకోవడం జరిగిందని, అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇంకా ఒక నెల ఉన్నదని, ఈ నెల రోజులు యోగ గురించి ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని, జూన్ 21 వ తారీకున విశాఖపట్నంలో మెగా ఈవెంట్ జరుగుతుందని దీనికి కొనసాగింపుగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనాలనే లక్ష్యంతో ఈ క్యాంపియన్ ను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ కోర్ట్ జడ్జి కిషోర్ గారు, డిఎస్ఓ రాజా రఘువీర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిఎస్ డి ఓ భూపతి రావు, డిఏఓ డాక్టర్ శ్రీనివాసులు, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె వి ఎన్ ప్రసాద్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, వినియోగదారుల సంఘాల అధ్యక్షులు శివ మోహన్ రెడ్డి, ఐఓసి సేల్స్ ఆఫీసర్ రామ్మోహన్, వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ ల సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు, వివిధ కంపెనీల పెట్రోల్ బంక్ డీలర్లు మరియు వారి సిబ్బంది పౌరసరఫరాల శాఖ కార్యాలయం సిబ్బంది తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**శస్త్ర చికిత్సల పై దృష్టి పెట్టాలి -మండల ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 23 :**
సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ఇందులో భాగంగా మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, సిబ్బంది, అందుబాటులో ఉన్నారు. ఆరోగ్య కేంద్రాలలో మందులు వివిధ రకాల ఆరోగ్య సేవలు ఎలా అమలు చేస్తున్నారనీ రోగులతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎక్కువమంది రోగులు వస్తున్నారని, లక్ష్యానికన్నా 120 శాతం ఎక్కువ చేస్తున్నారని, శస్త్రచికిత్సలు, సర్జికల్ ప్రొసీజర్స్ పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. నెలరోజుల క్రితమే ఆస్పత్రికి గైనకాలజిస్ట్ ని నియమించడం జరిగిందని, ఆస్పత్రిలో స్కానింగ్ పెరగాలని, డెలివరీలు నెలకి 30 జరగాలన్నారు. పర్యవేక్షణలో లోపదోషాల పట్ల డిసిహెచ్ఎస్ కి కొన్ని సూచనలు జారీ చేశారు. ఇక్కడ ఫార్మసీలో కొన్ని డేటా అప్డేషన్ ఎప్పటికప్పుడు లేదని, వైద్య సేవలకు సంబంధించి కూడా అప్డేషన్ చేస్తే ప్రజలకి కొన్ని లాభాలు వస్తాయని, ఆస్పత్రికి కూడా ఆర్థిక సహాయం వస్తుందన్నారు. జిల్లాలోని అన్ని సిహెచ్సిలలో కూడా డైట్ కాంట్రాక్ట్ ఫైనలైజ్ చేస్తామన్నారు. జిల్లాలో వివిధ సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో కూడా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సజావుగా చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వాటర్ సంప్ ని, తాగునీటి ట్యాంక్ ని, పోస్ట్మాస్టర్ గది, బయో మెడికల్ వేస్ట్ రూమ్, మందులు ఇచ్చు గది, ఫార్మసి స్టోర్ రూమ్, ఓపి, ఆపరేషన్ థియేటర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, పీడియాట్రిక్ వార్డ్, మాత శిశు కేంద్రం, తదితర వార్డులను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, బయోవేస్ట్ ని కాల్చరాదన్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్యులు ఎలా చూసుకున్నారు, ఎలాంటి వైద్యం చేశారు, ఎప్పుడు వచ్చారు, వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మందులు అన్ని ఇస్తున్నారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనంగా పీడియాట్రిక్ బెడ్లను ఏర్పాటు చేయాలని రోగులు కోరగా, నర్స్ ల రూమ్ ఒకటి తగ్గించి అక్కడ అదనంగా బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి శుభ్రం చేసేందుకు అవసరమైన మెటీరియల్ ఇవ్వాలన్నారు. ఆస్పత్రిలో లోపదోషాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మెడికల్ అధికారి డా.శివకార్తీక్ రెడ్డి, డా.మహేష్, హెడ్ నర్స్ శివకుమారి, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నేర నివారణే ప్రథమ కర్తవ్యంగా బాగా పని చేయాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
విధులలో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్బంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. డాభాల్లో మద్యం, ఒపెన్ డ్రింకింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాల పై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలపాలను ప్రోత్సహిస్తే ఎస్పీ స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగి దాడులు చేస్తాయన్నారు. పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు.మెజిస్ట్రేట్ లను కలిసి పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు.



ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.
కేసుల దర్యాప్తుల పై డిస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్ళినప్పుడు రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఒక్కరి ప్రాణం కాపాడినా వారి కుటుంబాన్ని కాపాడటమేనన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా



ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్ పలు రకాల సైబర్ మోసాలతో ప్రతి రోజు కు రాష్ట్ర వ్యాప్తంగా కోటి రూపాయల వరకు ప్రజలు సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారన్నారు.
డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులను చేధించాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ నేర సమీక్షా సమావేశంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# మద్యం షాపులలో నిర్దేశించిన వేళలో మాత్రమే అమ్మకాలు జరపాలి






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల వద్ద పరిశుభ్రత పాటిస్తూ షాపు వద్ద అమ్మకాలు నిర్దేశించిన వేళల లో మాత్రమే జరగవలెనని దీనిపై ఒక ప్రత్యేక బృందం గస్తీ నిర్వహిస్తుందని మద్యం దుకాణదారులకు తెలియజేయడమైనదిఇందులో భాగంగా పి శ్రీదేవి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కర్నూలు, ఆర్ హనుమంతరావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ( ఎన్ఫోర్స్మెంట్ ) మరియు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఈ ఎస్ టి ఎఫ్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు జయరాం నాయుడు , రాజేంద్రప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా నవీన్ బాబు మరియు సిబ్బంది మద్యం షాపుల వద్ద ముమ్మురమైన తనిఖీలు నిర్వహించి సమయపాలన గురించి ఆరా తీశారు. సమయ పాలనను పాటించేలా చర్యలు తీసుకోమని ఆదేశించడంతోపాటు ఆయా షాపులను హఠాత్తుగా తనిఖీ నిర్వహించడమైనది. ప్రకటనలో చంద్రహాస్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కర్నూలు తెలియజేశారు

## ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖాధికారి

**కర్నూలు ప్రతినిధి మే 23 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.శాంతికళ ప్రారంబించినారు.అనంతరం మాట్లాడుతూ శారీరక వ్యాయామం లేకుండా ఒకే చోట కూర్చొని పనిచేస్తే ఆరోగ్యం పాడవుతుందని ,జీవన ఆహారశైలిలో వచ్చిన మార్పులతో ఎక్కువ మంది అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. రక్తపోటు,షుగర్,క్యాన్సర్ తో పాటు ఇతర వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవిన్చవచ్చునని తెలిపారు.పూర్వికులు ఆహార పద్ధతి,శ్రమాధారిత జీవనశైలితోనే వారు పూర్తిగా ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు.ఆహారనియమాలు పాటిస్తూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలనీ,ఆహారంలో ఉప్పు తగ్గించుకోవాలి,పచ్చళ్ళు,నిల్వ ఉంచిన ఆహారపదార్థాలను తినకూడదని తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరములు పై బడిన వారందరూ రక్తపోటు,మధుమేహం వంటి పరిక్షలు చేయిన్చుకోవలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్?సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్,శైలేష్ కుమార్,సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి,డాక్టర్,రఘు,కార్యాలయ పరిపాలన అధికారి అరుణ .డెమో శ్రీనివాసులు ,ఎన్?సిడి సిబ్బంది ఫైనాన్సు కన్సల్టెంట్ అరుణ, ఆర్?కేఎస్?కే కన్సల్టెంట్ మల్లికార్జున, సత్యనారాయణ ,ఆరోగ్య కార్యకర్తలు మాధవి,లక్ష్మి,శివమ్మ,డిఈఓ హేమ సాయి,ఆశా రసూల్ బీ మరియు మాస్ మీడియా సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## “మద్దూరులో జరిగిన ఖయ్యూమ్ కుమారుని వివాహా వేడుకలో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్

**పాములపాడు మే 23 రిపబ్లిక్ న్యూస్:-** నందికొట్కూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తోగూరు.ఆర్థర్ శుక్రవారం పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో మట్టసం.ఖయ్యూమ్ కుమారుడు షేక్.ఖాజా హుస్సేన్ వివాహా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోగూరు.ఆర్థర్ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే-తోగూరు.ఆర్థర్ వెంట ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఓర్సు.రామసుబ్బయ్య, కేడీసీసీ మాజీ డైరెక్టర్ అహమ్మద్ హుసేన్, వేంపెంట గ్రామ సర్పంచ్-వై.మాణిక్యమ్మ, మండల కో ఆప్షన్ మెంబర్-సయ్యద్.ముర్తుజా అలీ, మండల నాయకుడు ముడియాల.వెంకట రమణారెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, గ్రంధి వేముల.పీరయ్య, మురహరి. రాజన్న,మా బాష, వేంపెంట రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, చాంద్ బాష, జూటూరు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు- జూపాడుబంగ్లా టి.షాజహాన్ బేగం, వేంపెంట రేకంధర్ సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**-31 అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపనలు -19 వార్డుల్లో రూ.12.28 కోట్లతో మౌలిక వసతుల కల్పన**

**- వైజాగ్ తరహా కర్నూలును తీర్చిదిద్దుతాం -దశాబ్దాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**

**-యస్.ఏ.పి. క్యాంపులో బైపాస్ నిర్మాణానికి శంకుస్థాపన**



**కర్నూలుబీ ప్రతినిధి మే 23 (రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.1వ వార్డులో రూ.45 లక్షలతో, 3వ వార్డు రూ.40 లక్షలతో, 6వ వార్డులో రూ.35 లక్షలతో, 10వ వార్డులో రూ.30 లక్షలతో, 14, 15వ వార్డుల్లో రూ.45 లక్షలతో, 16వ వార్డులో రూ.18.50 లక్షలతో, 8, 14 వార్డుల్లో రూ.15 లక్షలతో, 15వ వార్డులో రూ.30 లక్షలతో, 13వ వార్డులో రూ.2.22 కోట్లతో, 18వ వార్డులో రూ.15 లక్షలతో, 23, 24వ వార్డుల్లో రూ.50 లక్షలతో, 23వ వార్డులో 1.74 కోట్లతో, 43వ వార్డులో రూ.20 లక్షలతో, 44, 45వ వార్డుల్లో రూ.50 లక్షలతో 48వ వార్డులో రూ.95 లక్షలతో, 49వ వార్డులో రూ.70 లక్షలతో, 42వ వార్డులో రూ.85 లక్షలతో, 46వ వార్డులో రూ.1.30 కోట్లతో సిసి రహదారులు, డ్రైనేజీ కాలువలు, మరుగుదొడ్లు, ఫుట్పాత్లు, తదితర అభివృద్ధి పనులు అదేవిధంగా రూ.15 లక్షలతో రాజ్విహార్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ ప్రదేశాలలో ఎయిర్ క్వాలిటీ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రధానంగా రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వైజాగ్ తరహాలో కర్నూలు నగరం ఉండేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాంట్రాక్టర్లతో చర్చించి వారి సమస్యలు కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చామని, ప్రగతిని పరుగులు పెట్టించేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. శంకుస్థాపన చేసిన ప్రతి ఒక్క అభివృద్ధి నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. అశోక్ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం పడితే నీరు నిలిచే సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఏపి క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, దీని ద్వారా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు యస్.ఏ.పి. క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ చేరుకోవచ్చన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ను రూ.2700 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఓర్వకల్లు నుండి విజయవాడకు విమానసౌకర్యం కల్పించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును, ఇండిగో కంపెనీ ప్రతినిధిను కోరగా, వారు సానుకూలంగా స్పందించి జూన్ 2 నుండి విమానం సర్వీసులను ప్రారంభిస్తామని చెప్పడం ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషించదగ్గ విషయమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో భవిష్యత్తులో ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. 14 వేల కోట్లతో సెమీ కండక్టర్ల కంపెనీ, ఎలక్ట్రానిక్ వాహనాలు తయారీ కంపెనీ రాబోతున్నాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాజధానికి కచ్చితంగా విమాన సౌకర్యం ఉండాలన్న ఉద్దేశ్యంతో విమాన సర్వీసుల కోసం బలంగా కృషి చేశానన్నారు. రానున్న రోజుల్లో కర్నూలు - విజయవాడకు విమాన సర్వీసు ప్రతిరోజూ నడిపేలా కృషి చేస్తామన్నారు. దీంతో పాటు రెండు పైలట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా వచ్చాయన్నారు. ఇండియాలో పైలట్లు తక్కువ సంఖ్యలో ఉన్నారని, ఈ రంగంలో రాణించేందుకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతపురం నుండి కర్నూలు వరకు మెగా ఇండస్ట్రియల్ కారిడార్ చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమ రానున్న రోజుల్లో ఎంతో అభివృద్ధి చెందబోతుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వస్తాయన్నారు.
కమిషనర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి నగరపాలక సాధారణ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సైతం విజయవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. మొత్తం రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఇందులో 11 పనులకు రూ.3.59 కోట్లను సాధారణ నిధుల నుండి, మరో 11 పనులకు రూ.5.84 కోట్లను యన్క్యాప్ నిధులు, ఇంకో 9 పనులను 15వ ఆర్థిక సంఘం నుండి రూ.2.82 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తూ, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు.
కార్యక్రమంలో కార్పొరేటర్లు కురుబ పరమేష్, షాజహాన్, నిలోఫర్, పుల్లమ్మ, జకీయా ఆక్సారి, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, శివమ్మ, విజయకుమారి, రమనమ్మ, మాణిక్యమ్మ, మల్లికా బేగం, ఇంచార్జీ యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, శ్రీనివాస్ రెడ్డి, గిరిరాజు, గంగాధర్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ మహేష్, స్వాతి, రామ్మోహన్, ఖాసిం, గోవింప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జనరల్ ఫండ్స్ తో అభివృద్ధి కార్యక్రమాలు

## రూ. 2.05 కోట్ల విలువ చేసే స్వచ్ఛ వాహనాలు ప్రారంభం

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 23 :** నగరపాలక సంస్థలో 2.05 కోట్ల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామితో కలసి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నగరపాలక సంస్థను కేవలం 11 నెలల్లోనే గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి ,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం పై అవగాహన






**డోన్: మే 23రిపబ్లిక్ న్యూస్ :** పట్టణంలోని డోన్ రైల్వే స్టేషన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే సీనియర్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్ డా. నరసింహ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఉద్యోగులు, ప్రయాణికులు కృషి చేయాలని కోరారు. మొదటి రోజు పర్యావరణ ప్రాముఖ్యత పై రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకై తాము కృషి చేస్తామని రైల్వే ఉద్యోగులు , ప్రయాణికులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలు మే 22 నుండి జూన్ 5 వరకు కొనసాగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ రైల్వే స్టేషన్ హెల్త్ ఇన్ స్పెక్టర్ జి. విజయ్ కుమార్, స్టేషన్ మేనేజర్ జి. వెంకటేశ్వర్లు, కిరణ్, మునిస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ పనులు వేగవంతం

## త్వరలో పీఏబిఆర్ నుంచి రూరల్ ప్రాంతాలకు తాగునీరు

## ఇక తాగునీటి సమస్య ఉండదన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం. మే 23 :** రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు పీఏబిఆర్ నుంచి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శు క్రవారం వడ్డుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో జరుగుచున్న పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి 97 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. పీఏబిఆర్ నుంచి తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ఆత్మకూరు మండలంలో 17పంచాయతీలలోని 25 గ్రామాలకు, అనంతపురము రూరల్ మండలంలో 16 పంచాయతీలలోని 23 గ్రామాలకు త్రాగునీరు అందనుంది. అయితే పైప్ లైన్ నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల – గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందని ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. ఎమ్మెల్యే చొరవతో ఫారెస్ట్ పనుల సమస్యకు క్లియరెన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు వరకు పైపులైన్ దాదాపు పూర్తైంది. ఆత్మకూరు నుంచి అనంతపురం వరకు 6.0 కిలోమీటర్లకు పైపులు టాటా కంపెనీ ఖరగ్ పూర్ నుంచి తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ పని పూర్తి అయిన వెంటనే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీటి సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో చిన్నంపల్లి, సజ్జలకాలువ, సిండికేట్ నగర్, అక్కంపల్లి, సోమలదొడ్డి, నరసనాయునికుంట, ఎం.బి.పల్లి, ఆకుతోటపల్లి కక్కలపల్లి, ఎస్.కె.యూనివర్సిటీ లలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రెండు మండలాల పరిధిలో ఇక తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# పరిశ్రమలు ఏర్పాటుతోనే ఆర్థిక ప్రగతి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 23 :** జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుతోనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్,ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 21 యూనిట్లకుగాను 62 లక్షల 86 వేల 041 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలన్నారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎల్డిఎంను ఆదేశించారు. విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని, వారికి శిక్షణ, రుణము మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. బనానా ఫైబర్ తో బ్యాగులు, టోపీలు తయారు చేయొచ్చని, ఇందుకు సంబంధించి ఎస్హెచ్జి మెంబర్లకు, రైతులకు పీఎంఈజిపిలో రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని, ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ సర్వీసులో 13 సర్వీసులను పరిశ్రమల శాఖకు సంబంధించి ఏపీఐఐసీకి ఇవ్వడం జరిగిందని, ఆయా సర్వీసులకు సంబంధించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా, ఈ విషయమై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హరిట్ అమృత్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీకెవి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, ఏపీఎస్ఎఫ్పి బిఎం మహేష్, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్,అధికారులు, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి వాస్తవాలు తెలుసుకో

## నీ అవినీతి,దౌర్జన్యాల చిట్టా బయట పెడతాం -నగర మేయర్ మహమ్మద్ వసీం



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 23 :** నగర ఎమ్మెల్యే దగ్గుపాటి వాస్తవాలు తెలుసుకోకుండా పదే పదే అవాస్తవాలు మాట్లాడుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అయితే నగర ప్రజలకు ఎవరి చరిత్ర ఏమిటో స్పష్టంగా తెలుసునని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ద్వారా నగర పాలక సంస్థకు మంజూరు అయిన యంత్రాలను శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహకారంతో మా పాలకవర్గం హయాంలో రూ 1045 కోట్ల అభిరుద్ధి కార్యక్రమాలు నగరంలో చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికలకు 3 నెలల ముందు నగరానికి వచ్చిన దగ్గుపాటి ప్రసాద్ వైసీపీ కంటే రెట్టింపు సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక్క సంక్షేమ పథకం కానీ,ఒక్క రూపాయి అభిరుద్ధి కార్యక్రమం కానీ చేయకుండా అపద్దాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఒక్క రూపాయి నిధులు తీసుకురాకున్నా వైసీపీ హయాంలో మంజూరు అయిన పనులు,తమ పాలక వర్గం ఆమోదించిన పనులు ప్రారంభిస్తూ కూటమి పాలనలోనే నగరంలో అభిరుద్ధి జరుగుతోందని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని,ఎవరి హయాంలో అభిరుద్ధి జరిగిందో నగర ప్రజలకు తెలుసునన్నారు. అనంతరం డంప్ యార్డ్ లో మాజీ ఎమ్మెల్యే, తాను రూ.9 కోట్ల అవినీతికి పాల్పడినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతున్నారని బిల్లులు చెల్లించిందే రూ.11 కోట్లు లోపు అయితే రూ.9 కోట్ల అవినీతికి ఆస్కారం ఎక్కడ ఉందనీ ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తాను స్వయంగా కలెక్టర్ కు లేఖ రాశానని,విచారణ తర్వాతనే బిల్లు చెల్లించాలని కలెక్టర్ ను కొరడమే కాకుండా ప్రతి కౌన్సిల్ సమావేశంలో తాను స్పష్టంగా చెపుతుంటే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెపుతున్నారన్నారు. విచారణ తర్వాత బిల్లును చెల్లించాలని చెపుతున్న మేము అవినీతికి పాల్పడినట్లా,కాంట్రాక్టర్లకు అనుకూలంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అవినీతికి పాల్పడినట్లా అన్నారు. ఇప్పటికే తాము అదే నిర్ణయంకు కట్టిబడి ఉన్నామని మీ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా త్వరితగతిన విచారణ జరిపించాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని విమర్శించే స్థాయి దగ్గుపాటికి లేదన్నారు. ఏడాది పాలనలో నీవు చేసిన అవినీతి, అక్రమాల చిట్టా మా వద్ద ఉందని సందర్భం వచ్చినప్పుడు అన్ని బయట పెడతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను మేయర్ వసీం హెచ్చరించారు. పదే పదే తనను డమ్మీ మేయర్ అంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మైనార్టీలు అంటే అంత చులకనా అన్నారు. తన హయాంలో నగరంలో రూ,1045 కోట్ల అభిరుద్ధి జరిగిందని,నీ హయాంలో ఒక్క రూపాయి అభివృద్ధిని కూడా తీసుకురాలేక పోయావని నీవు దమ్మివా,నేను దమ్మివా అని గుర్తించుకోవలన్నారు. మా హయాంలో 50 డివిజన్ ల పరిధిలో జరిగిన అభిరుద్ధిపై బుక్ రూపొందించామని,నీకు కూడా పంపిస్తా చూసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటికి మేయర్ సూచించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని నీ బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,సైఫుల్లా బేగ్,శ్రీనివాసులు,ఎస్ఈ చంద్ర సేఖర్,ఈఈ షాకీర్ హుస్సేన్,వైసీపీ నాయకులు దాదా ఖలందర్,కుళ్లా యిస్వామి,గంగాధర్,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# కోవెలకుంట్ల పట్టణంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన

## - కోవెలకుంట్లలో అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన మంత్రి

- రూ. 2 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం
- వారం రోజుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించి.. వచ్చే 3 నెలల్లో పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశం
- సంతపేటలోని ఉచిత మినరల్ ప్లాంట్ నిర్వహణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి
- స్వయంగా వాటర్ ప్లాంట్ లో నీటిని తాగి స్వచ్ఛతను పరిశీలించిన మంత్రి



**నంద్యాల, మే 23 ,రిపబ్లిక్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిచారించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు..నేడు బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల పట్టణంలో స్థానిక ఎంపీడీవో, ఇతర అధికారులతో కలిసి మంత్రి విస్తృతంగా పర్యటించారు.. గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణ అభివృద్ధి, గ్రామ పంచాయతీ, సచివాలయం సిబ్బందిని వెంటబెట్టుకుని కోవెలకుంట్ల పట్టణం వ్యాప్తంగా పలు వీధుల్లో మంత్రి కలియతిరిగారు.. ఈ పర్యటనలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ముఖ్యంగా కోవెలకుంట్ల పట్టణంలోని అధ్వానంగా ఉన్న డ్రైనేజి కాలువలను నేడు మంత్రి పరిశీలించారు.. మురుగునీటి నిల్వకు ఆస్కారం లేకుండా సక్రమంగా డ్రైనేజీ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. సాయినగర్, ముదిగేడు రోడ్ నుండి వెటర్నరీ హాస్పిటల్, %వాదీ×% కాలనీ నుండి సంతపేట, మరియు అమ్మవారిశాల వరకు సుమారుగా రూ. 2 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. వారం రోజుల లోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించి, 3 నెలల లోపు పూర్తిచేసే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సూచించారు..

## సంతపేటలోని మినరల్ ప్లాంట్ నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి



సంతపేటలోని ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. వాటర్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ప్లాంట్ లోపల భాగాలు తుప్పు పట్టడం, వాటర్ ప్లాంట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం చూసి మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం వాటర్ ప్లాంట్ లో నీటిని స్వయంగా త్రాగి.. మంచి నీటి స్వచ్ఛతను పరిశీలించడం జరిగింది.. ఇలాంటి నీరు ప్రజలు ఎలా త్రాగుతారని అధికారులపై మండిపడ్డారు. గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహిస్తున్న సదరు వాటర్ ప్లాంట్ అపరిశుభ్రంగా ఉండటంపై సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈరోజు సాయంత్రం లోపు వాటర్ ప్లాంట్ రూమ్ ను శు భ్రం చేసి తనకు ఫోటోలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణను మెరుగుపరుచుకుని.. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు..

# హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం





**నగరి నియోజకవర్గం 23 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు చిత్తూర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ అధికారీ డాక్టర్.వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నాగరాజు కళా బృందం వారి చేత వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి,సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి ప్రజలకు జంగం శ్రీనివాసులు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డాక్టర్. ఎయిల్ అరసు గారు ,సర్వ్ ట్రెయిన్ ఎడ్యుకేట్ పీపుల్ సొసైటి (స్టెప్స్) ప్రాజెక్ట్ మేనేజర్ ఆరుముగం, ఏఎన్ఎం.సుమ ఓ.ఆర్.డబ్ల్యూస్.ఇందుమతి, పీర్ ఎడ్యుకేటర్స్.శీలారాణి, గుణసుందరి,మంజు అలాగే అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు,బ్యూలా, సుమతీ,జగదీష్,కుమార్ ప్రజలు,రేఖ మరియు పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు పాల్గోన్నారు.

# కోవిడ్ తిరిగి పాజిటివ్ కేసులు వస్తున్నందున ముందస్తు జాగ్రత్తల పై

## చిత్తూర్ వైద్య ఆధికారి జూమ్ ద్వారా అవగాహన.



**చిత్తూరు టౌన్ 23 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ) :** చిత్తూర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి.సుధారాణి మరియు ప్రోగ్రాం అధికారులతో, స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ వీరపాండ్యన్ గారు క్రింది విషయాలపై జూమ్ ద్వారా రివ్యూ చేశారు. మన బయట చుట్టుపక్కల దేశాలలో కోవిడ్ తిరిగి పాజిటివ్ కేసులు వస్తున్నందున ముందస్తు జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని తెలిపారు. దీనిపై ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే %జుఎ=% ఎంప్లాయిస్ హెల్త్ రికార్డ్స్ పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ పిహెచ్సి కి వచ్చేటప్పుడు ఆధార్ కార్డుతో వచ్చి తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తద్వారా వెనకటికి చికిత్స సులభం అవుతుందని తెలిపారు. ఇది 100% చేయాలన్నారు. సమాజంలో ఉన్న అందరూ జనాభాకు(గర్భిణీ స్త్రీలతో పాటు) అభ ఐడి క్రియేట్ పూర్తి చేయాలన్నారు. తద్వారా అన్ని రకాల ప్రోగ్రామ్స్ ను సులభంగా మానిటర్ చేయచ్చున్నారు. ప్రతి ప్రోగ్రాం అధికారి ఈ టాస్క్ ను పూర్తి చేయాలన్నారు. అలాగే ఎన్.సి.డి సర్వేనందు తక్కువగా నమోదు చేస్తున్న వారిపై దృష్టి పెట్టి స్పీడ్ అప్ చేయాలన్నారు. మాత శిశు మరణాలు రాకుండా ఉండాలంటే గర్భస్థ సమయం నుంచి అందించాల్సిన సేవలు తప్పక ఇస్తూ, హాస్పిటల్ నందు కాన్పులు, బయట కాన్పులు వెంటనే ఎస్ ఎన్ సి యు కి రిఫర్ చేసి చికిత్స చేసినట్లయితే మరణాలు లేకుండా చూడొచ్చు అన్నారు. కారణాలను లోపాలను వెతికి రెక్టిఫై చేసి పిల్లల మరణాలను నివారించాలన్నారు. కాన్పులన్నీ తప్పనిసరిగా పిహెచ్సి ,సిహెచ్సి నందు చేయాలని హైరిస్క్ కేసులు మాత్రం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పులు చాలా తక్కువ ఉండాలని తెలిపారు. ఆర్ సి హెచ్, ఐడి కి అభ ఐడి తప్పనిసరిగా 100%లింక్ చేయాలి.. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ఆప్స్ నందు నూరు శాతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి. ప్రధానమంత్రి జన్ ఔషది యోజనను తక్కువ రేటుతో మందులను అందరూ వినియోగించుకునేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ ప్రసాద్ , డి ఐ ఓ డాక్టర్ హనుమంతరావు, , డాక్టర్ అనిల్ కుమార్,,డాక్టర్ ప్రవీణ,డాక్టర్ అనుష,రామ్మోహన్,ప్రసాద్,శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

## : రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు డిమాండ్



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 23 మే 2025 (రిపబ్లిక్ న్యూస్ ):**
ఈరోజు తిరుపతిలోని యూత్ హాస్టల్ నందు రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, వి. రాజ్ కుమార్, మునీంద్ర నాయక్, సరస్వతమ్మ, ఆరుద్ర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ జేమ్స్ పై దాడి కేసు ఈనెల 16వ తేదీన నమోదు చేసినప్పటికీ ఈ కేసులోనే ముద్దాయిలను ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం చాలా బాధాకర విషయం అని వీరు మండిపడ్డారు. అట్రాసిటీ చట్టం బలంగా ఉన్నప్పటికీ కొంతమంది అధికారులు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అని అనడానికి జేమ్స్ కేసు నిదర్శనమని అదేవిధంగా అట్రాసిటీ కేసుల విషయంలో పోలీస్ శాఖ వారు విచారణలో జాప్యం చేస్తుండడం వలన అట్రాసిటీ కేసులో బాధితులకు న్యాయం జరగడంలేదని తెలిపారు. ఎడ్యుకేషన్ హబ్ గా తిరుపతి ఎక్కువ యూనివర్సిటీ లో ఉండడంతో యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (యు. జి .సి) నియమ నిబంధనలకు ప్రకారం రాయలసీమలో ఉన్న యూనివర్సిటీలను యు.జి.సి కమిషన్ సందర్శించాలని వీరు కోరారు. టీటీడీలో ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ ఎస్టీ ఉద్యోగాలకు పదోన్నతి కల్పించాలని, దళిత, గిరిజన గోవిందం పేరుతో ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ఆలయాలు ,వివాహ మండపాలు నిర్మించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నివారణ కొరకు అధికారులు పనిచేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు శేషాద్రి, కృష్ణమూర్తి, రామకృష్ణ, వరలక్ష్మి, బైపల్లి గంగాధర్, చిరంజీవి, నాగలక్ష్మి ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులు డా.సూర్యారావుకు

# ఎన్టీఆర్ జాతీయరత్న పురస్కారం



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 23, రిపబ్లిక్ న్యూస్:** శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కళా భూషణ్ డాక్టర్ పి.ఏ.భాస్కరరావు ఆధ్వర్యములో నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా జాతీయరత్న పురస్కార ప్రదానం జరిగింది. జిల్లా పౌర గ్రంధాలయం విశాఖపట్నంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడకు చెందిన కళాకారుడు డాక్టర్ తురగా సూర్యారావుకి ఎన్టీఆర్ జాతీయ రత్న అవార్డు ప్రదానం చేసి సత్కరించారు.అనివార్య కారణాల రీత్యా సూర్యారావు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా కాకినాడకు చెందిన పరమేశ్వరరావు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా అవార్డ్ పంపినారు. కాకినాడ సత్కళవాహిని లో జరిగిన ఒక కార్యక్రమంలో జెఎన్టియుకే వీసీ సియేస్ఆర్కే ప్రసాద్ పురస్కారం అందించారు. సత్కళావాహిని వ్యవస్థాపకులు డాక్టర్ ఇ వి.కృష్ణ మాచార్యులు,కార్యదర్శి పున్నం సత్యానందం, సత్కళావాహిని కమిటీ కార్యవర్గ సభ్యులు గరికిపర్తి నమఃశివాయ,నాగమణి,భాస్కర రామం తదితరులు సూర్యారావు ను అభినందించారు.

## చిత్తూర్ ఎం.ఎల్.ఏ గురజాలా జగన్ మోహన్ చేతుల మీదుగా DSC ఉర్దూ అభ్యర్థులకు CEDM మెటీరియల్ పంపిణీ




**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 23 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ):** చిత్తూరు నియోజక వర్గం పరిసర ప్రాంతాలలో ఉన్న మైనారిటీ విద్యార్థులకు DSC CEDM మెటీరియల్ పంపిణీ నీ చిత్తూరు MLA గురజాల జగన్ మోహన్ చేతుల మీదుగా చేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే ఉచిత ఉర్దూ మెటీరియల్ ను పంపిణీ ఈరోజు చేసారు.ఎంఎల్ఏ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దీన్ని సద్వియుగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఖాజి సయ్యద్ కమాలుల్లా జుహూరి మాట్లాడుతూ ముస్లిం ప్రజానీకానికి ఎంతో సహాయ సహకారాలు అందజేస్తున్నారు అని కొనియాడారు.అంజుమన్ తరకీ ఉర్దూ కమిటీ వారు ఎంఎల్ఏ కి కృతజ్ఞతలు తెలపారు.ఈకార్యక్రమంలో అంజుమన్ సభ్యులు అబ్దుల్ ఘని,అబ్దుల్ గఫార్, పీసీఆర్ ప్రిన్సిపాల్, పార్టీ నాయకులు జాఫర్ షరీఫ్, అక్మల్ ఖాన్,కార్పొరేటర్ సయ్యద్,అక్తర్,సుల్తాన్, రసూల్,రూటా మునీర్, షేరు,కుయ్యా,తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం హాకింగ్స్ పాఠశాల నిరభ్యంతరంగా కొనసాగుతుంది

### : పాఠశాల కమిటీ చైర్మన్ హాఫీజ్



**కుప్పం 23 మే ( రిపబ్లిక్ న్యూస్ ):** కుప్పం పట్టణంలోని హాకింగ్స్ పాఠశాల నిరభ్యంతరంగా కొనసాగుతుందని, ఎవ్వరు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పాఠశాల కమిటీ అధ్యక్షులు హాఫీజ్ పత్రికాముఖంగా తెలిపారు. శుక్రవారం నాడు ఆయన పాఠశాలలో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో తాము హాకింగ్స్ ఇంటర్నేషనల్ పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా కొనసాగుతున్న తమ పాఠశాలలో 950 మంది విద్యార్థులు చదువుకుంటున్నట్టు తెలిపారు. అదేవిధంగా తమ విద్యాసంస్థ 120 మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ బోధిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన అనుమతులన్నీ పాఠశాల పొందిందని, అయితే తమ పాఠశాల అనుమతులను రద్దు అయినట్టు వచ్చిన వార్తలలో వాస్తవం లేదన్నారు. సీబీఎస్సీ అనుమతులు పొందిన తమ పాఠశాలకు సంబంధించి కేవలం రాష్ట్ర ప్రభుత్వ అనుమతులను మాత్రమే రద్దు చేసినట్టు తెలిపారు. అయితే సిబిఎస్సి అనుమతులతో తమ పాఠశాల నిరభ్యంతరంగా కొనసాగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## బహుజన సేన శాంతిపురం మండల ప్రచార కార్యదర్శిగా కోతిగుట్లపల్లి తిప్పన్న.



**కుప్పం నియోజక వర్గం 23 మే 25 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
బహుజన సేనలో విశ్వాసంతో నమ్మకంతో పనిచేసిన అబ్బకల దొడ్డి పంచాయతీ కి చెందిన కోతిగుట్లపల్లి తిప్పన్నను మండల కమిటీ లోకి ఎన్నుకోవడం మంచి పరిణామం అని బహుజన సేన కార్యకర్తలు ఆశాభవం వ్యక్తం చేశారు.ఈ పదవి ఇచ్చినందుకు బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు అన్న గారికి,రాష్ట్ర కార్యదర్శి గోవింద్ ,జిల్లా అధ్యక్షులు సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పం శివకుమార్ మరియు జిల్లా నాయకులకు మండలకమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వైసిపి నాయకులు పుల్లారెడ్డి మృతి బాధాకరం

## వైసిపి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 23 :**
నగరంలోని తపోవనంకు చెందిన వైయస్సార్ సీపీ నాయకులు జి.పుల్లారెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైసీపీ మాజి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి పుల్లారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియాజేశారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వైయస్సార్సీపి పార్టీలో పుల్లారెడ్డి కృషిని కొనియాడారు. ఆ కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెన్నపూస రవీంద్ర రెడ్డి వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురం మండల కన్వినర్

# బుల్లెట్ దండపాణి అన్న K.S.M వేలు హటస్మరణం.



**కుప్పం 23 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ) :** శాంతిపురం మండల కన్వినర్ బుల్లెట్ దండపాణి గారి అన్న టమోటో యార్డ్ వ్యాపారి K. S. M వేలు గారి హటస్మరణం తో అతని మరణవార్త విని బుల్లెట్ దండపానీ ని ఓదార్చుడంకై MLC K.R.J భరత్ , శాంతిపురం మండలం ఎంపీపీ వసుంధర, కోదండ రెడ్డి మరియు ఎక్కువ సంఖ్యలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులూ అతని ఇంటికి చేరుకున్నారు!

# మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్ చేసిన గంగమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాండ్ర. శివానందరెడ్డి, గిత్త.జయసూర్య

**పాములపాడు మే 23 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో మాజీ సర్పంచ్ జి. హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ పూజా కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి సీనియర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది. అనంతరం పాములపాడు మండల టిడిపి నాయకులు జి.హరిప్రసాద్ యాదవ్, జి.మంజుల దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషణ్ డైరెక్టర్



కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, కడియం.సుబ్బయ్య, కడియం.వేణుగోపాల్, కే.పుల్లన్న యాదవ్, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సోషల్ మీడియా ప్రతినిధి డక్కా.శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొని విందు భోజనం చేయడం జరిగింది. మిట్టకందాల గ్రామంలో జరిగిన గంగమ్మ, సుంకళా పరమేశ్వరి, తదితర దేవతల జాతరకు నందికొట్కూరు రూలర్ సీఐ సుబ్రహ్మణ్యం, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, జూపాడుబంగ్లా ఎస్సై-లక్ష్మీనారాయణ యాదవ్, ఏఎస్ఐ-యేసయ్య, పోలీస్ కానిస్టేబుల్ లు రసూల్, ఏ.ఖాజా, పి.చెన్నయ్య, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



### తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి - నిరుద్యోగ యువతకు భరోసా

### కాంగ్రెస్ నాయకులతో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



**వికారాబాద్ జిల్లా 23 మే (రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల 29వ తేదీన బిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను తాండూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మెగా జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. తాండూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకుల కోసం తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, వినాయక కన్వెన్షన్ హాల్ తాండూరు లో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఇందులో దాదాపు 50 కంపెనీలు సుమారు 10వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. జాబ్ మేళా ఏర్పాటుకు అన్ని సిద్ధం చేసినట్లుగా పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో జయప్రదం చేయాలని, ప్రతి ఒక్క నిరుద్యోగ యువతి యువకుల దృష్టికి తీసుకువెళ్లి జాబ్ కు అప్లికేషన్ చేసే విధంగా తోడ్పడాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని అన్ని కుల సంఘాలు ఇందులో భాగ్యస్వామ్యం అయి జాబ్ మేళాలను జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ,డిసిసిబి జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నరసింహులు, అజయ్ ప్రసాద్, చెన్నారం అనిల్, లింగదలీ రవికుమార్, రాము నాయక్, పార్టీ అధ్యక్షులు హబిబ్ లాలా,గోపాల్ ,మాజీ కౌన్సిలర్లు ప్రవీణ్ ,బోయ రవి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్‌రెడ్డి పేరు..

## అవినీతి బండారం బయటపడిందన్న కెటిఆర్



%నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు.
ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు.
కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీచేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

## సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు

**హైదరాబాద్, మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.





### అదిలాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్లను

# నిండా ముంచిన హరీష్ రావు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ (మే 23):-**
అకాల వర్షాల వల్ల వ్యవసాయ మార్కెట్ యార్డులలో కష్టాల పాలవుతున్న రైతులకు తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల బడ్జెట్ని అప్పనంగా అప్పటి మంత్రి హరీష్ రావు తన నియోజకవర్గం నిధుల మళ్లింపు చేశాడని, మళ్లించిన నిధులను తిరిగి ఇవ్వకుండా వ్యవసాయ మార్కెట్లో బడ్జెట్లో మాఫీ రూపంలో ప్రభుత్వం చేత దొడ్డి దారిలో జీవోలు పాస్ చేసి వ్యవసాయ మార్కెట్లను దాదాపు 10 కోట్ల రూపాయలు ముంచారని తెలిపారు, ఆనాడు ఈ చర్యలపై మాట్లాడని టిఆర్ఎస్ పార్టీ నాయకులు నేడు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులపై మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదమని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా జొన్నల కొనుగోలు ప్రారంభించడమే కాకుండా ఎక్కువ సెంటర్లలో కొనుగోలు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నది కాబట్టే రైతులు నష్టపోకుండా పంటను అమ్ముకున్నారని ఇప్పుడు కూడా తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనిపించే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 23 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఇటీవల సౌదీలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన ఆరెల్లి ఆకాష్ అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుశనపెల్లి చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎండపల్లి వెల్గటూర్ మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, చల్లూరి రామచంద్రం గౌడ్, నాయకులు మారం జలంధర్ రెడ్డి, రామడుగు రాజేష్, జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్, కోడి గంగయ్య, గంగాధరి రాజేశం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు





# ఎఫ్‌సిఐ తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా డికె అరుణ



**హైదరాబాద్, మే 23, రిపబ్లిక్ న్యూస్ :-**
మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమెను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీ, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ సమర్థవంతంగా అమలు చేయడంలో డీకే అరుణ కీలక పాత్ర పోషిస్తారు. ఈ కమిటీ రైతులు, వినియోగదారుల హితాలను కాపాడటంతో పాటు తనిఖీలు నిర్వహిస్తూ, ఆహార ధాన్యాల నాణ్యత, నిల్వ సామర్థ్యం, రవాణా వంటి అంశాలపై సలహాలు ఇస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.కాగా తనకు ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డీకే అరుణ కృతజ్ఞతలు తెలిపారు. 'రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం నా లక్ష్యం. ఈ బాధ్యత ద్వారా తెలంగాణలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తా'నని ఆమె పేర్కొన్నారు. కాగా డీకే అరుణ స్వస్థలమైన గద్వాల పట్టణంలో ఈ నియామకం సందర్భంగా ఆమె అభిమానులు, బీజేపీ కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. డీకే అరుణ నాయకత్వంలో తెలంగాణలో ఆహార ధాన్యాల నిర్వహణ, సమర్థవంతంగా ఉంటుందని విశ్వసిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# భారతీయ కళలకు అంతర్జాతీయ గుర్తింపు

### నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు

ముంబై,మే **మే 23, రిపబ్లిక్ న్యూస్ :-** న్యూయార్క్ నగరంలో 'నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్' కార్యక్రమాన్ని జరపనున్నట్లు రిలయన్స్ అధినేత ఆర్యనీతా అంబానీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. భారతీయ కళలను పరిరక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, పంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది. మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు- నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు.

# ఉత్సాహభరితంగా సాగుతున్న కళారాధన వేసవి శిక్షణ శిబిరాలు

-ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తామని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక,సాంస్కృతిక శాఖ.

- క్రమశిక్షణతో కళా సాధన చేస్తున్న బాలలు, - యువత.అంకితభావంతో శిక్షణ ఇస్తున్న కోచ్ లు

- వేసవి సెలవులు పిల్లలు సద్వినియోగం చేసుకుంటున్నారని తల్లిదండ్రుల హర్షం





**నంద్యాల మే 23( రిపబ్లిక్ న్యూస్) :** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న 24 వ "కళా సాధన "లలిత కళలు, మార్షల్ ఆర్ట్స్ క్రీడల వేసవి ఉచిత శిక్షణా శిబిరం ఉత్సాహ పూరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు దాదాపు 400 మంది బాల బాలికలు, యువత 30 మంది శిక్షకుల ఆధ్వర్యంలో వివిధ అంశాలలో కెవిఎమ్ పురపాలక పాఠశాల ఆవరణలో శిక్షణ పొందుతున్నారు. ఆహ్లాదపరిచే శాస్త్రీయ నృత్యాల శిక్షణ ఒకవైపు, ఉల్లాసంగా సాగుతున్న ఆధునిక నృత్య శిక్షణ మరొకవైపు, శాస్త్రీయ సంగీతంలో మెలకువలు నేర్చుకుంటు తమ గాన కళ ను మెరుగు పరుచుకుంటున్న బాలలు, తమ కుంచెలతో రంగు రంగుల బొమ్మలు వేస్తున్న చిన్నారులు, వ్యర్థాలతో ఉపయుక్తమైన అలంకరణలు తయారు చేస్తూ తమ సృజనాత్మక శక్తి కి మెరుగులు పెడుతున్న బాలికలు, చీరలపై పెయింటింగ్ నేర్చుకుంటున్న మహిళలు, సంస్కృత శ్లోకాలు, తెలుగు పద్యాలు నేర్చుకుంటున్న విద్యార్థులు, చదరంగంలో మెలకువలు నేర్చుకునే క్రీడాకారులు, కరాటే, టైక్వాండో మార్షల్ క్రీడలలో ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకుంటున్న బాల బాలికలతో శిక్షణ శిబిరం కళ కళ లాడుతున్నదని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ,కార్యనిర్వాహక కార్యదర్శి మరియు క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ తెలిపారు. కళారాధన గత పాతిక సంవత్సరాలుగా ఒక కరోనా సమయంలో తప్పించి క్రమం తప్పకుండా ప్రతి ఏట ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలంలో బాలలు సెల్ ఫోన్ మరియు సోషల్ మీడియా కు ఆకర్షితులై సమయాన్ని వృధా చేసుకుంటున్నారని, ఈ శిక్షణా శిబిరాలు పిల్లలను ఆ దారి నుండి మళ్లించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించడానికి, వెలికితీయడానికి ఈ శిబిరాలు తోడ్పడుతున్నాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు .

నెల రోజుల శిక్షణ తర్వాత ముగింపు ఉత్సవం మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తామని, శిక్షణ పొందిన బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని అందుకు అవసరమైన మేకప్, దుస్తులు, లైటింగ్, సెట్టింగులు అన్ని కళారాధన ఏర్పాటు చేస్తుందని, శిక్షణ పొందిన వారి నుండి ఎటువంటి రుసుము తీసుకోకుండా శిక్షణ శిబిరాలు, ముగింపు ఉత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారం అందిస్తున్నదని,కళారాధన తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పీఎం శ్రీ క్రింద చేపట్టిన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

## జూన్ 6వ తేది నాటికి పెండింగ్ పనులు పూర్తి కావాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 23, రిపబ్లిక్ న్యూస్:-** పిఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం క్రింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద మొదటి విడత కింద 28 పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144 పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేది నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలలో నిర్మించిన రసాయన ప్రయోగశాల గోడల మీద రసాయనాల పేర్లతో కూడిన పెయింటింగ్స్ వేయించాలన్నారు. అదే విధంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయంలో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్ కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులపై జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు నిర్మాణాలకు మూడు రోజులు, వర్షపు నీటి నిల్వ కుంటలు, టాయిలెట్స్ ను వారం రోజుల్లో నిర్మించే అవకాశం ఉందని నాణ్యతలో రాజీ పడకుండా 15 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# వన్ స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు అందజేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 23, రిపబ్లిక్ న్యూస్ :-** వన్ స్టాప్ సెంటర్ ద్వారా హింసకు గురైన మహిళలకు సహాయ సహకారాలు అందించడంలో మెరుగైన సేవలు అందజేయాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మిషన్ శక్తి సమీకృత మహిళా సాధికారత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జి ఐసిడిఎస్ పిడి తేజేశ్వరి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ద్వారా అవసరం ఉన్న మహిళలకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ ను 2024వ సంవత్సరం ఆగస్టు 1వ తేది జిల్లాలో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 32 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుల వివరాలను పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందిన మహిళలు కౌన్సిలింగ్ పొందిన అనంతరం సంబందిత స్వస్థలాల్లో వారు ఏ పరిస్థితిలో ఉన్నారన్న విషయాన్ని ఎప్పటికపుడు విచారిస్తూ ఉండాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లో కూడా మహిళలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లతో పాటు వన్ స్టాప్ సెంటర్ చిరునామా, సిసిఏ నెంబర్లు కూడా ఏర్పాటు చేసేలా చూడాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పిల్లల్లో విద్యార్థి దశ నుండే పోక్సో కేసులపై అవగాహన కల్పించడం ద్వారా కొంత మేరకు కేసుల తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడానికి పెళ్లిల సమయంలో వివాహ వేదిక బుక్ చేసుకునే సమయంలో వధువు, వరుడి పుట్టిన తేదీలను పరిశీలించాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టును భర్తీ చేసేలా ఫైల్ ప్రాసెస్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో స్వీయ రక్షణ కోర్సులను జూన్ లో ప్రారంభించి సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యార్థినిలు, మహిళలు కూడా అందరీ చరవాణిలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, శక్తి టీమ్ ద్వారా అన్ని పాఠశాలలు, కళాశాల లోని విద్యార్థినలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కమిటీ సమావేశంలో యువజన సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ జుబేదాబేగం, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ల సమస్యలు పరిష్కరిస్తాం

ఓర్వకల్లులో పరిశ్రమ ఏర్పాటుకు అడుగులు

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్

క్రెడాయ్ ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో ప్రారంభించిన మంత్రి



**కర్నూలు. ప్రతినిధి మే 23 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో క్రెడాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ అతిథులతో కలిసి ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. స్టాల్స్ యజమానులు తమ వెంచర్ల గురించి మంత్రికి వివరించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రియల్ ఎస్టేట్ రంగానికి మంచి రోజులు వచ్చాయని చెప్పారు. బిల్డర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని వెల్లడించారు. ఏ రాష్ట్రంలో అయినా రియల్ ఎస్టేట్ రంగం బాగుంది అంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేస్తున్నట్లు భావించాలన్నారు. జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 14 వేల కోట్ల రూపాయలతో సెమీ కండక్టర్ ప్రాజెక్టు కు క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని, అలాగే ఎలక్ట్రిక్ వెహికల్స్ పరిశ్రమకు కూడా క్యాబినెట్లో క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. అనంతరం క్రెడాయ్ ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో డైరీని మంత్రి ఆవిష్కరించారు.



# యోగా వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన



**నంద్యాల క్రైం, మే 23, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని మైదానం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ యోగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా తీసుకునే ఆహారం లాగానే యోగాను కూడా మన దినచర్యలో భాగంగా చేసుకోవాలి. మనిషి క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. ప్రతి మనిషి రోజువారి ప్రణాళికలో యోగాను చేర్చుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రావని, చేసే పనులు చురుగ్గా చేయగలరు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలి. ప్రతి మనిషి జీవనశైలిలో ఒత్తిడి లు వంటివి ఉండవనన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లలో మెరుగైన వసతులు కల్పించండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే 23, రిపబ్లిక్ న్యూస్ :-** జిల్లా పరిధిలోని 7 ఆర్టీసీ బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డిపో మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. ప్రతిరోజూ దాదాపు 1, 20,000 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారని ... బస్టాండ్ లలో అందుకు తగ్గ వసతులను ఏర్పాటు చేయాలని DPTO, DIMS లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ బస్టాండ్ లో త్రాగు నీటి సౌకర్యం, పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం తదితర స మెరుగైన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద బస్టాండ్లలో వాటర్ బబుల్స్ అవసరానికి తగినట్లు అధిక ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా వుంచాలని డిపో మేనేజర్లను సూచించారు. బస్టాండ్ లలో నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అందుకు తగ్గ మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు

# మహానందీశ్వరున్ని దర్శించుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.



**మహానంది మే 23, రిపబ్లిక్ న్యూస్ :-** మహానందీశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన వేద పండితులు, ఏఈఓ మధు, శ్రీ కామేశ్వరి దేవి సహిత, శ్రీ మహానందీశ్వర స్వామి వారికి అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి జ్ఞాపిక అందజేయగా,వేదపండితులు వేద ఆశీర్వచనము అందించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మహానంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com